


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 29-11-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 69 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## మూడు జిల్లాల్లో సీఎం జగన్ ఏరియల్ సర్వే

- మృతుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా
- వరద నష్టంపై ముగిసిన సీఎం జగన్ సమీక్ష



**నివర్ తుపాన్: మృతులకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా**

వరద నష్టంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సమీక్షా సమావేశం ముగిసింది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం స్థానిక అధికారులతో పంటనష్టంపై సుదీర్ఘంగా చర్చించారు. సమీక్ష అనంతరం సీఎం మాట్లాడుతూ.. పంటనష్టాన్ని సమగ్రంగా పరిశీలించామని, ప్రతిఒక్క వరద బాధితుడిని మానవతాధృక్పథంతో చూడాలని అన్నారు. తుపాను ప్రభావంతో చిత్తూరు జిల్లాలో ఆరుగురు, కడప జిల్లాలో ఇద్దరు మృతిచెందారని వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తరువాయి 2లో..

అమరావతి: నివర్ తుపాను ప్రభావంతో దెబ్బతిన్న మూడు జిల్లాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు. శనివారం తాడేపల్లి నుంచి బయలుదేరిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గన్నవరం విమానశ్రయం నుంచి నేరుగా చిత్తూరు జిల్లాకు వచ్చారు. అక్కడ నుంచి తుపాను ప్రభావిత ప్రాంతాల్లో నష్టాన్ని ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం రేణిగుంట విమానాశ్రయంలో వైఎస్సార్, చిత్తూరు, నెల్లూరు జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వరద ప్రభావంపై సమీక్ష చేపట్టారు. అనంతరం సీఎం తాడేపల్లికి తిరుగు పయనమవుతారు. కాగా, తుపాను ప్రభావంతో శుక్రవారం కూడా రాష్ట్రంలో పలు జిల్లాలు వర్షంతో తడిసి ముద్దయ్యాయి.



## మీ సమిష్టి కృషికి అభినందనలు

### జైడస్ సిబ్బందిని ఉద్దేశించి ప్రధాని ట్వీట్

### 'కొవిషీల్డ్' ప్రయోగాలను పరిశీలించిన మోదీ



అహ్మదాబాద్: అహ్మదాబాద్‌లోని జైడస్ క్యాడిలా బయోటెక్ పార్క్‌లో కొవిడ్-19 టీకా అభివృద్ధిని సమీక్షించిన ప్రధాని మోదీ..ఈ ప్రయోగంలో పాల్గొన్న సిబ్బంది సమష్టి కృషిని ప్రశంసించారు. 'జైడస్ క్యాడిలా అభివృద్ధి చేస్తోన్న స్వదేశీ డీఎన్ఏ ఆధారిత టీకా గురించి సమగ్రంగా తెలుసుకునేందుకు అహ్మదాబాద్‌లోని జైడస్ బయోటెక్ పార్క్‌ను సందర్శించాను. ఈ ప్రయత్నం వెనక ఉన్న సిబ్బంది సమష్టి కృషిని నేను అభినందిస్తున్నాను. ఈ కీలక ప్రయాణంలో భారత ప్రభుత్వం వారితో చురుగ్గా పని చేస్తుంది' అని మోదీ ట్వీట్ చేశారు.

కరోనా టీకా అభివృద్ధిని సమీక్షించేందుకు మోదీ మొదట అహ్మదాబాద్‌లో పర్యటించారు. జైడస్ సంస్థ అభివృద్ధి చేసిన 'జైకోవ్-డి' టీకా ప్రయోగాల గురించి శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. పీపీఈ కిట్ ధరించి ప్రయోగశాలను పరిశీలించారు. ప్రస్తుతం ఈ టీకా రెండో దశ ప్రయోగాలు జరుపుకొంటోంది. అహ్మదాబాద్ నుంచి మోదీ హైదరాబాద్‌లోని భారత్ బయోటెక్‌ను సందర్శించారు. అనంతరం పుణె బయల్దేరి వెళ్లనున్నారు.

అక్కడ ఆస్ట్రాజెనెకా, ఆక్స్‌ఫర్డ్‌తో కలిసి సీరం సంస్థ అభివృద్ధి చేస్తున్న 'కొవిషీల్డ్' వ్యాక్సిన్ ప్రయోగాలను పరిశీలించారు. టీకా అందుబాటు, పంపిణీకి సంబంధించిన వివరాల గురించి శాస్త్రవేత్తలను ఆరా తీశారు. కొవిషీల్డ్ టీకా రెండు దశల ప్రయోగాలు పూర్తయ్యాయి. మూడో దశ ట్రయల్స్ కోసం అధికారిక ప్రక్రియ పూర్తయింది.

**జైడస్ బయోటెక్ పార్క్‌లో మోదీ**

మోదీ.. అక్కడి జైడస్ క్యాడిలా బయోటెక్ పార్క్‌ను సందర్శించారు. ఈ సంస్థ అభివృద్ధి చేసిన 'జైకోవ్-డి' టీకా ప్రయోగాలను గురించి శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. పీపీఈ కిట్ ధరించి వ్యాక్సిన్ తరువాయి 2లో..



## మహాత్మా జ్యోతిరావు పూలేకు నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్



విశాఖపట్నం : "మహాత్మా జ్యోతిరావుపూలే" చిత్ర పటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ వి వినయ్ చంద్ ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో "మహాత్మా జ్యోతి రావు పూలే" చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టర్ గోవిందరావు, ఎ. ప్రసాద్,, బిసి కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమలలో 25 నుంచి వైకుంఠద్వార దర్శనం



తిరుమల: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఏర్పాట్లు చేస్తోంది. తిరుమలలో డిసెంబర్ 25 నుంచి పది రోజుల పాటు భక్తుల దర్శనార్థం ఉత్తర ద్వారాన్ని తెరిచి ఉంచనున్నట్లు తితిదే ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ మేరకు తితిదే ధర్మకర్తల మండలి తీర్మానాలను సుబ్బారెడ్డి మీడియాకు వివరించారు. శ్రీవారి ఆలయ ధ్వజస్తంభం, బలిపీఠం, తిరుచానూరు ఆలయంలోని సూర్యప్రభ వాహనానికి బంగారు తాపడం చేయించనున్నట్లు చెప్పారు. నడక దారిలోని గోపురాలకు మరమ్మతులు చేయించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే తిరుమలకు 100 నుంచి 150 ఎలక్ట్రిక్ బస్సులు నడపాలని మండలి సమావేశంలో తీర్మానించామన్నారు. అనాథ పిల్లల కోసం తితిదే నిర్వహిస్తున్న బాలమందిరంలో రూ.10 కోట్లతో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తరువాయి 2లో..

## బలహీన వర్గాల జీవితాల్లో పెను మార్పులు : చెల్లుబోయిన



విజయవాడ: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నెరవేరుస్తూ బలహీనవర్గాలకి అండగా ఉందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తదితరులతో కలిసి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలకి ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలె అని గుర్తు చేశారు. పూలే తరువాయి 2లో..






## బీసీల అభ్యున్నతికి పునరంకితమవుతాం

### వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



తాడేపల్లి: మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో సమసమాజం నిర్మాణం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు సంస్కరణలు తీసుకువస్తున్నారని పార్టీ వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా శనివారం వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యంక్రమంలో సజ్జల మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో మరింత నిర్మాణాత్మకంగా బీసీల అభ్యున్నతికి పునరంకితమవుతామని తెలిపారు. ఈ ఏడాదిన్నర కాలంలో బీసీలను బాక్‌బోన్ కులాలుగా మార్చామని తెలిపారు. దానిలో భాగంగా 56 బీసీ కార్పోరేషన్లు ఏర్పాటు చేసి వారికి ప్రాధాన్యం ఇచ్చామని ఆయన గుర్తుచేశారు. వచ్చే మూడేళ్లలో కూడా బీసీలను ముందు వరుసలో నిలుపుతామని ఆయన వ్యాఖ్యానించారు.

రాష్ట్ర బీసీ సెల్ కన్వీనర్ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ.. అణగారిన వర్గాలకు సముచిత స్థానం కోసం పాటుపడ్డ మహనీయుడు జ్యోతిరావు పూలే అని గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరో జ్యోతిరావు పూలేగా బీసీల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో? సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, మంత్రులు బొత్స సత్యనారాయణ, చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ, గుమ్మనూరు జయరామ్, బీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జంగా కృష్ణమూర్తి, పార్టీ ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు పార్థసారథి, జోగి రమేష్, కాపు రామచంద్రారెడ్డి, విజయవాడ సిటీ అధ్యక్షుడు బొప్పన భవకుమార్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శివరమిరెడ్డి, చేనేత విభాగం అధ్యక్షుడు చిల్లపల్లి మోహనరావు, గుంటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏసురత్నం, రాష్ట్ర అధికార ప్రతినిధులు నారుమల్లి పద్మజ, నారాయణమూర్తి, ఈదా రాజాశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలును వేగవంతం చేయాలి

## బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ ఆదేశం



విశాఖపట్నం : ప్రభుత్వ పథకాల అమలును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు, బ్యాంకర్లు, డిఆర్డిఎ, యుసిడి, మెప్మా పిడిలు, ఇతర జిల్లా అధికారులతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ క్రియాశీల కార్యక్రమాలన్నింటిని పక్కాగ అమలు చేయాలన్నారు. అర్హత గల ప్రతీ లబ్దిదారునికి ప్రభుత్వ పథకాలు అందాలని ఆయన ఆదేశించారు. అందుకు బ్యాంకర్లంతా సహకరించాలని, అలాగే బ్యాంకు లింకేజి, జగనన్న తోడు, సున్నా వడ్డీ, కిసాన్ క్రెడిట్ కార్డులు, ఆసరా, వైయస్ఆర్ చేయూత, తదితర పథకాలపై ఆయన సుదీరంగా సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న వాటిని సత్వరమే విడుదల చేయాలని చెప్పారు. ప్రభుత్వ పథకాల అమలలో రాష్ట్రంలో విశాఖపట్నం ముందంజలో ఉండాలన్నారు. అర్హత గల ప్రతీ లబ్దిదారునికి ప్రభుత్వ పథకాలు అందాలని స్పష్టం చేశారు. వై.యస్.ఆర్. భీమా కు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే డిఆర్డిఎ, యుసిడి, మెప్మా పిడిలకు తెలియజేయాలని పేర్కొన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డులకు సంబంధించి లబ్దిదారులకు త్వరితగతిన ఋణాలు అందచేయాలన్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొనే లబ్దిదారులకు జగనన్న తోడు పథకంను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కూరగాయలు, తోపుడు బళ్లు, చిన్న చిన్న టిఫిన్

షాపులు, పూలు, మోటారు సైకిళ్ళపై వెళ్ళి వ్యాపారం చేసుకొనే వారు, పళ్లు, కిరాణా, బడ్డీ కొట్టులు, ఫ్యాన్సీ, మగ్గం వర్క్, క్లాత్ అండ్ హేండ్లూమ్స్, లేస్ వర్క్, స్టీల్ షాపులు, కుమ్మరి, కిచెన్ అండ్ ప్లాస్టిక్ సామానులు, బ్యూటీ అండ్ ఫ్యాషన్, బ్రేస్ వేర్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ గూడ్స్, కలంకారి, ఏటికొప్పాక బొమ్మలు, లెథర్ పప్పెట్స్, కొండపల్లి బొమ్మలు, బొబ్బిలి వీణా, తదితర వ్యాపారులు జగనన్న తోడు పథకం కింద్రకు వస్తారని, జగనన్నతోడు పథకంనకు సంబంధించి అర్హత గల లబ్దిదారులు దరఖాస్తు చేసుకోకపోతే అలాంటి వారు దరఖాస్తు చేసుకోవడానికి ముఖ్యమంత్రి ఒక నెల రోజులు సమయం ఇచ్చారని, నెల రోజుల కంటే ముందుగానే ఒక వారం రోజుల సమయం పాటు ఒక స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్-2, పిడిలు దృష్టి సారించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి. అరుణ్ బాబు మాట్లాడుతూ మంజూరైన ప్రభుత్వ పథకాలను సత్వరమే లబ్దిదారులకు పంపిణీ చేయాలని బ్యాంకర్లను కోరారు. ట్రక్కులను మంజూరు చేయడం జరుగుతుందని ఆ వాహనాలకు ఋణాలు ఇవ్వాలని తెలిపారు.

## డిసెంబర్ 6లోగా బ్యాక్ లాగ్ పోస్టుల

# విద్యార్హతలు అప్‌లోడ్ చేయాలి

### -సహాయ సంచాలకులు కె.జీవన్‌బాబు

శ్రీకాకుళం : జిల్లాలోని విభిన్నప్రతిభావంతుల స్పెషల్ రిక్రూట్ మెంట్ డ్రైవ్ లో దరఖాస్తు చేసుకొని విద్యార్హతల దృవపత్రాలను సమర్పించని అభ్యర్ధులు డిసెంబర్ 6లోగా www.dw2020backlogsklm.in వెబ్ సైట్ నందు అప్ లోడ్ చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె.జీవన్ బాబు కోరారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసారు. 2019-20 సం.నకు విభిన్న ప్రతిభావంతుల స్పెషల్ రిక్రూట్ మెంట్ డ్రైవ్ కు సంబంధించి క్లాస్ - 4 మరియు గ్రూప్ - 4 బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకై 2020 మార్చి 26లోగా పై తెలిపిన వెబ్ సైట్ నందు దరఖాస్తుతో పాటు విద్యార్హతలను నందు అప్లోడ్ చేయాలని కోరడం జరిగిందని తెలిపారు.

కానీ కోవిడ్, లాక్ డౌన్ కారణంగా 646 మంది అభ్యర్ధులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ తమ విద్యార్హతలను అప్ లోడ్ చేయలేదని చెప్పారు. దరఖాస్తు చేసుకొని విద్యార్హతల ధృవపత్రాలను సమర్పిం చని అభ్యర్ధులు డిసెంబర్ 6వ సాయంత్రం 5.00గం.లలోగా సంబంధిత వెబ్ సైట్ నందు అప్ లోడ్ చేసుకోవాలని ఆయన కోరారు. నిర్ణీత తేదీ ముగిసిన తర్వాత ధృవ పత్రాలను అప్ లోడ్ చేయుటకు వీలుపడదని ఆయన ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. అప్ లోడ్ చేయగోరు అభ్యర్ధులు తమ పరిధిలో గల మండల అభివృద్ధి అధికారి కార్యాలయం లేదా గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సహకారంతో సదరు వెబ్ సైట్ నందు అభ్యర్ధి యొక్క ఆధార్ నెంబర్ లేదా ఇదివరకు దర ఖాస్తు చేసుకున్న రిజిస్టర్ నెంబరుతో అప్లికేషన్ తెరచి విద్యార్హతల ధృవపత్రాలను అప్ లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇదివరకు దరఖాస్తు చేసుకొని విద్యార్హతల ధృవపత్రాలను సమర్పించని అభ్యర్ధులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

# వినాయక్ నగర్ లో మహాత్మ జ్యోతిరావు పూలే 130వ వర్ధంతి



గాజువాక : 72వార్డ్ వినాయక నగర్ వుడా కాలనీ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అండీ బోయిన అప్పారావు కార్యాలయంలో మేధావి, ప్రముఖ సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 130వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర బీసీ యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండి బోయిన లక్ష్మీ విచ్చేసి జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని సమసమాజం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. భారతదే శంలో మొట్టమొ దటి మహాత్మా అని పిలిపించుకునే మహాను భావులని సమాజంలో సగభాగం అయిన మహి ళలు అభివృద్ధి చెందితేనే సమాజం పురోగతి చెందుతుందని చెప్పారు. మొట్ట మొదటిసారిగా నమ్మిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని ఆయన ఆదర్శంగా ఆయన భార్య సావిత్రిబాయి పూలే చదివించి జ్యోతిరావు పూలే ఆయన భార్య సావిత్రి బాయ్ పూలే కలిసి మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారని తెలియజేశారు. ఆదర్శమైన జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం స్మరించుకోవడం గొప్ప విషయం అన్నారు.


ఈ కార్యక్రమానికి అతిథులుగా 72వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి శ్రీనివాస్ , వేంపాడు అప్పారావు , అప్పారావు బత్తిన పరదేశి , నక్క లక్ష్మణ్ రావు , పాల సన్యాసి రావు, విశ్వనాథ్ , వెంకట్ గౌడ్ , తోకాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల వెన్నంటే వుంటా - నాగోతి శివాజీ



మధురవాడ : మహా విశాఖ 7 వ వార్డు మధురవాడ వాంబేకాలనీ లో తెలుగుదేశం కార్యకర్తలు పింకీ వెంకటలక్ష్మి అలాగే పులపర్తి విజయలక్ష్మి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరినీ శనివారం విశాఖ జిల్లా తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ నాగోతి శివాజీ పరామర్శించారు.అలాగే వాళ్లకు నిత్యావసర సరుకులు,నగదు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో చెప్పిన మాదిరిగానే పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి ముందుకు తీసుకెళ్తానని,అలాగే ప్రతి కార్యకర్త క్షేమం నాకు ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేధావి సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతి రామ్ పులే 130 వ వర్ధంతి




గాజువాక: గాజువాక వైసిపి పార్టీ కార్యాలయం వద్ద శనివారం జ్యోతి రామ్ పులే 130 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పులామాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ జ్యోతిరామ్ పులేని జోతిబా పూలే అని కూడా పిలువబడే జ్యోతిరావు గోవిందరావు పులే ఒక భారతీయ సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త, మహారాష్ట్రకు చెందిన రచయిత. అతను కులం పేరుతో తరతరాలుగా, అన్నిరకాలుగా అణచివేతకుగురెట్కొన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. అనంతరం ఏన్నేటి రమణ మాట్లాడుతూ భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడాడని అన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడని 1873 సెప్టెంబరు 24న , పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి ఒక సంస్థని ఏర్పాటు చేసారు అని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు మార్టు పూడి పరదేశి, నక్క వెంకటరమణ, రెడ్డి జగన్నాథం, పల్లా చిన్ని తల్లి, గంగులూరి రోజా రాణి, సంపంగి ఈశ్వరరావు, ద్వారపూడి బ్రహ్మం, బోడ్డ గోవింద్, సారిపల్లి గణపతి, ఉమా, సోనీ, సుధ, సేవా దళ వాసు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రతి భారతీయుడికి ప్రాథమిక హక్కు

### - గాజువాక బీజేపీ కన్వీనర్ డాక్టర్ కెఎన్ .ఆర్



గాజువాక : ఓటు హక్కు అనేది ప్రతి భారతీయుడికి ప్రాథమిక హక్కు అని దానిని సక్రమంగా వినియోగించుకోవాలని గాజువాక నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ డాక్టర్ కర్ణంరెడ్డి నర్సింగరావు స్పష్టం చేసారు. జీవీఎంసీ 72వ వార్డు పాత కర్నవానిపాలెంలో ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ నివాసం ఉంటూ ఓట్లు లేనివారిని గుర్తించి వారికి ఆన్-లైన్‌లో వారి వివరాలు నింపి,ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, బీ.జే.పి గాజువాక నియోజకవర్గ కన్వీనర్ డా.కరణంరెడ్డి. నరసింగరావు, వార్డు కార్పొరేటర్ అభ్యర్ధి సిరసపల్లి .నూకరాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కే.ఎన్.ఆర్ మాట్లాడుతూ ఓటు ప్రతిభారతీయుని ప్రాదమిక హక్కు అని, ఎన్నికలలో మంచి నాయకులకు ఓటువేసి గెలిపించుకోవాలంటే , ఓటు లేని ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. బీ.జే.పి రాష్ట్ర అధ్యక్షులు సోము.వీర్రాజ , జిల్లా అధ్యక్షులు మేడపాటి .రవీంద్ర పిలుపు మేరకు డిశంబరు 15వ తేదీ వరకు గాజువాక నియోజకవర్గంలోని అన్ని వార్డులలో పర్యటించి ఓటు లేనివారిని గుర్తించి వారికి ఓటు నమోదు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీ.జే.పి వార్డు మహిళా మోర్చ అధ్యక్షురాలు పుష్ప ,నాయకులు ప్రకాష్,రామునాయుడు, సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# మీ సమిష్టి కృషికి అభినందనలు



ప్రయోశాలను పరిశీలించారు. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్ రెండో దశ ప్రయోగాల్లో ఉంది. అంతకుముందు సంస్థ ప్రమోటర్లు, ఎగ్జిక్యూటివ్‌లతో మోదీ చర్చించారు. దాదాపు గంటపాటు ప్లాంట్‌లో గడిపారు. ప్రధానిని చూసేందుకు జైడస్ బయోటెక్ పార్క్ వద్దకు ప్రజలు భారీగా చేరుకున్నారు. వారికి మోదీ అభివాదం చేశారు.

అహ్మదాబాద్ తర్వాత ప్రధాని మోదీ.. హైదరాబాద్, పుణెల్లో పర్యటించనున్నారు. హైదరాబాద్‌లో భారత్ బయోటెక్ అభివృద్ధి చేస్తున్న 'కొవాగ్జిన్', పుణెలో ఆస్ట్రాజెనెకా, ఆక్స్‌ఫర్డ్‌తో కలిసి సీరం సంస్థ అభివృద్ధి చేస్తున్న 'కొవిషీల్డ్' వ్యాక్సిన్ ప్రయోగాలను మోదీ పరిశీలించనున్నారు. మోదీ పర్యటన వివరాలను ప్రధాని కార్యాలయం ట్విటర్ ద్వారా వెల్లడించింది. కరోనాపై పోరులో భారత్ నిర్ణయాత్మక దశకు చేరుకున్న సమయంలో వ్యాక్సిన్ సన్నద్ధతపై శాస్త్రవేత్తలతో చర్చించేందుకు ప్రధాని ఈ పర్యటన చేపట్టినట్లు తెలిపింది. టీకా అభివృద్ధి, ఎదుర్కొంటున్న సవాళ్లు, దేశంలోని ప్రతి ఒక్కరికీ వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి మార్గసూచీ వంటి అంశాలను ప్రధాని ఈ పర్యటనలో సమీక్షించనున్నట్లు పేర్కొంది.

# మూడు జిల్లాల్లో సీఎం జగన్ ఏరియల్ సర్వే



భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను వెంటనే అందించాలని అధికారులను ఆదేశించారు.

అలాగే పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రతిఒక్కరికి రూ.500 చొప్పున తక్షణ సాయం ప్రకటించాలన్నారు. పంట నష్టంపై తక్షణం అంచనాలు వేసి నివేదిక అందించాలని అధికారులను కోరారు. దెబ్బతిన్న ప్రాజెక్టుల వద్ద యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని సూచించారు. కాగా నివర్ తుపాన్ తీవ్ర ప్రభావం చూపిన చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాల్లో సీఎం జగన్ శనివారం ఏరియల్ సర్వే నిర్వహించిన విషయం తెలిసిందే. అనంతరం తుపాను ప్రభావిత జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో తిరుపతి ఎయిర్‌పోర్ట్‌లో భేటీ అయ్యారు. నష్టపోయిన రైతులను అదుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.

# తిరుమలలో 25 నుంచి వైకుంఠద్వార దర్శనం

చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తితిదే పరిధిలో సౌర, పవనశక్తి వినియోగించుకోవాలని నిర్ణయం తీసుకున్నామని.. అందుకుగాను చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. హిందూ సనాతన ధర్మ పరిరక్షణకు చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. అన్ని జిల్లా కేంద్రాల్లో స్వామివారి కల్యాణం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు సుబ్బారెడ్డి వెల్లడించారు.

దేవస్థానం ఆస్తులపై శ్వేతపత్రం..

తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయనున్నట్లు సుబ్బారెడ్డి తెలిపారు. భక్తులు స్వామివారికి సమర్పించిన ఆస్తుల వివరాలను వెల్లడిస్తామన్నారు. తితిదే ఆస్తులకు సంబంధించి ఓ కమిటీని ఏర్పాటు చేసి, పీఠాధిపతులను సంప్రదించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అంతేకాకుండా డిపాజిట్లను జాతీయ బ్యాంకుల్లోనే కొనసాగించాలని ధర్మకర్తల మండలి సమావేశంలో నిర్ణయించిన్నట్లు స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్రాల సెక్యూరిటీ బాండ్ల కొనుగోలు నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు చెప్పారు.

## బలహీన వర్గాల జీవితాల్లో పెను మార్పులు : చెల్లుబోయిన

ఆశయాలని తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని సీఎం వైఎస్ జగన్ బలహీనవర్గాలని బ్యాక్‌బోన్‌గా చూస్తున్నారని తెలిపారు. ఎన్నో సంక్షేమ పథకాలతో బలహీన వర్గాలకి అండదండగా నిలబడిన ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమన్నారు. చదవండి: మూడు జిల్లాల్లో సీఎం జగన్ ఏరియల్ సర్వే బలహీనవర్గాలకి 56 కార్పోరేషన్లు ఏర్పాటు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌ది అని కొనియాడారు. ఇంగ్లీష్ మీడియం, అమ్మఒడి లాంటి సంక్షేమ పథకాలతో సీఎం వైఎస్ జగన్ బలహీనవర్గాల జీవితాలలో పెను మార్పులు తీసుకువచ్చారని గుర్తుచేశారు. మహిళలకి 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా సీంఎ జగన్ బీసీ మహిళల జీవితాలలో వెలుగులు నింపారన్నారని తెలిపారు. విద్యకి అత్యధిక ప్రాధాన్యతనివ్వడం ద్వారా బీసీలు ఉన్నత చదువులు అభ్యసించడానికి అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడిన సీఎం జగన్ మంత్రివర్గంలో పనిచేయడం మా అదృష్టమని తెలిపారు. బలహీనవర్గాలకి అండగావుంటున్న తమ ప్రభుత్వానికి మహాత్మా జ్యోతిరావు పూలె ఆశీస్సులు ఉంటాయని చెప్పారు.

# రానున్న ఎన్నికలలో తెదేపా గెలుపే ధ్యేయం



గాజువాక : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలో విశాఖ జిల్లాలోని అన్నివార్డుల్లో తెదేపా అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా కృషి చేయాలని విశాఖ మేయర్ పదవి ని తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కి బహుమతిగా అందివ్వాలని పార్టీ శ్రేణులకు విశాఖ జిల్లా టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నక్కా లక్ష్మణరావు పిలుపునిచ్చారు.

## 65వవార్డు లో శిథిలావస్థకు చేరుకున్న
# అంగన్వాడీలను ఆధునీకరించండి
*-65వవార్డు జనసేన బీజేపీ ఉమ్మడి కార్పొరేట్ అభ్యర్థిని రెయ్యి రత్న*



గాజువాక : 65వవార్డు లో సంజీవ్ కాలనీ ప్రియదర్శిని కాలనీలోని అంగన్వాడీలు శిథిలా స్థితికి చేరుకున్నాయని,వాటిని పునర్నిరిమించాలని 65వ వార్డు జనసేన బీజేపీ ఉమ్మడి కార్పొరేట్ అభ్యర్థిని రెయ్యి రత్న శనివారం అధికారులను డిమాండ్ చేశారు. గతంలో జోనల్ కమిషనర్ కు వినతి పత్రాలు కూడా ఇవ్వడం జరిగిందని, కానీ నేటికీ ఎటువంటి స్పందన అధికారులలో లేకపోవడం గమనర్హం ఆందోళన వ్యక్తం చేశారు.

వర్షాకాలం సమయంలో పిల్లలతో అంగన్వాడీలో కేంద్రాలలో ఉంటే ప్రమాదానికి లోనవుతారేమోనని భయంగా ఉందన్నారు. పై స్లాబ్ ముక్కలు విరిపడుతున్నాయ్ అని వర్షపు నీరు అంత కూడా చెమ్మల ద్వారా మొత్తం నీళ్లు లోపలికి వచేస్తున్నాయని అన్నారు. అయితే ఈ విషయాన్ని పై అధికారులకు దఫాదఫాలుగా తెలియజేసిన ఎటువంటి స్పందన లేదని అంగన్వాడీ టీచర్లు వాపోతున్నారు. అయితే ఈ విషయం పై గతంలో పలుమార్లు జీవీఎంసీ కమిషనర్ కి ఆన్లైన్ లో కూడా కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని రెయ్యిరత్న తెలిపారు. మీ జోన్ అధికారులకు మీ కంప్లైంట్ ను ఫార్వర్డ్ చేస్తాం అన్నారు.

కానీ నేటికీ ఎటువంటి స్పందన లేదు పరిస్థితి మాత్రం అలాగే ఉందని అన్నారు. సంజీవిగిరి కాలనీలో నేటికి ఎటువంటి అంగన్వాడీ జీవీఎంసీ భవనం లేదు అద్దె భావనంలో అంగన్వాడీ నిర్వశిస్తున్నారన్నారు. ఉన్న భవనాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం లేదని, తక్షణమే అంగన్వాడీ లకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని రెయ్యి రత్న తెలియజేసారు.

# లోహిత్ జన్మదిన వేడుకల్లో రక్తదాన శిబిరం



మధురవాడ : అన్ని దానాలకన్నా రక్త దానం మిన్న అని సీనియర్ పాత్రికేయుడు, ప్రముఖ మీడియా ప్రతినిధి జాఫర్ అభిప్రాయపడ్డారు శనివారం మహా విశాఖ 5 వ వార్డ్ లో గల నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ వెంకట్ లోహిత్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు, ముందుగా ప్రముఖల నడుమ కేక్ ను కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం నగరాల చైర్ పర్సన్ పిళ్ళా సుజాత అక్కడే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ వెంకట్ లోహిత్ అత్యంత మృదు స్వభావి అని,కరోనా కష్టకాలంలో అనేక విశిష్ట సేవలను అందించారని కొనియాడారు.మరిన్ని ఉన్నత పదవులను అధిహారించి ప్రజలకు మరిన్ని సేవలను అందించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ఆపదలో ఉన్న వారికి సహాయాన్ని అందించడం లో మరొకరు సాటి లేరని కొనియాడారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము,పిఎం పాలెం సిఐ రవి కుమార్,రాష్ట్ర నగర కార్పొరేషన్ చైర్మన్ పిల్లా సుజాత,వైసిపి నాయకులు పిల్లా సత్యన్నారాయణ, అల్లాడ లింగేశ్వరరావు, పోతిన ఎల్లాజీ, పిళ్ళా రమణ, గుంటుబోయిన సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి
# నృసింహ దీక్షలు ప్రారంభం





సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి 42 రోజుల నృసింహ దీక్షలు శనివారం నాడు నృసింహ పీఠాలలో ఘనంగా ప్రారంభ మయ్యాయి.

ప్రతీయేడు సింహగిర కొండపై ఈ దీక్షలు ఘనంగా అట్ట హాసంగా ప్రారంభిం చేవారు కొవిడ్ నిబంధనలు నిబంధ నలు నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని అధికారులు రద్దుచేశారు దీంతో దీక్షలు చేపట్టే దీక్షా పరులు వారి పీఠా లలో గురుస్వామి లు అప్పన్న పాదాల చెంత మాలలు వస్త్రాలను ఉంచి ప్రత్యేక పూజలు జరిపి అవి మాల స్వీకరించు స్వాములు కు అందజేశారు.

నృసింహ మాలలు మొదలు కావడంతో సింహాచలం ప్రాంతాలు హరి నామస్మరణ తో కళకళలాడుతున్నాయి.



### యరకన్నపేటలో కూలిన పెంకిటిల్లు

నాతవరం : వర్షాలకు పెంకుటిల్లు కూలింది. నాతవరం మండలం సరుగుడు పంచాయతీ యరకన్నపేట గ్రామానికి చెందిన చెడ్డ మంగాదేవికి చెందిన పెంకు టిల్లు గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి కుప్పకూలింది. తమను ఆదు కోవాలని వారు కోరుతున్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి బాటలు వేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే
### నేటి తరానికి ఆదర్శనీయుడని
### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు



విశాఖపట్నం : ముని శ్రీరామకృష్ణ చెప్పారు. విజయ నగరం కలక్టరేట్ సమీపంలోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం వద్ద ఏపీ నాగవంశ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పూలే వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. సామాజిక, విద్యా రంగాలలో బడుగు వర్గాల అభివృధికి బాటలు వేసిన ఘనత పూలేకు దక్కుతుందన్నారు. ఈసందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో వేదిక కోశాధికారి అవనాపు దేవుడు, సభ్యులు కాళ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే, ఎంపీ కార్యక్రమాన్ని
# జయప్రదం చేయండి
### వైసీపీ మండల పార్టీ ప్రెసిడెంట్ సిరపురపు



పరవాడ : పరవాడ మండలము తాణాం గ్రామంలో సుమారు రెండు కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న పరవాడ నుండి తానాం మీదుగా తాడి మూడుమదాలు (ఎన్.హెచ్ 5 రోడ్డు) వరుకు మూడు గ్రామాలను కలిపే తారురోడ్డు శంకుస్థాపనకు నేడు శ్రీకారము చూడుతామనీ వైసిపి మండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా స్దానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ , అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు భీశెట్టి వెంకట సత్యవతి హాజరుఅవుతారుఅని తెలిపారు.తదనంతరం 11.30 గంటలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన 'జగనన్న తోడు పథకాన్ని పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే ,ఎంపీ చేతుల మీదుగా 'జగనన్న తోడు' కార్డు లు పంపిణీ చేస్తారుఅని సిరపురపు అప్పలనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల నాయకులు, కార్యకర్తలు విధిగా హాజరుకావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం




గోపాలపట్నం : జగనన్న తోడు పథకం ద్వారా చిల్లర వర్తకులకు పెద్దన్న గా ఉన్న ముఖ్యమంత్రి జగనన్నకు ఏమిచ్చి రుణం తీర్చుకోగలను 90 వ వార్డు బాజీ జంక్షన్ చిల్లర వర్తకులు అన్నారు ఈసందర్భంగా చిల్లర వర్తకులు జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైయస్సార్ సిపి 90 వార్డు అధ్యక్షుడు చుక్క ప్రసాద్ రెడ్డి అలాగే వార్డు ప్రధాన కార్యదర్శి దొడ్డి సతీష్, నగర ప్రధాన కార్యదర్శి వై వెంకట్రావు, మరియు సంత వర్తకులు, పార్టీ నాయకులు పైడిరాజు, తంబి, యూత్ అధ్యక్షుడు జశ్వంత్, కడితే రాజు, దాసు, సన్యాసి రావు తదితరులు పాల్గొన్నారు.

### పేకాట స్థావరంపై పోలీసులు దాడి

అచ్యుతాపురం : పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేసి 5 గురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని రూ . 39 వేలు స్వాదీనం చేసుకున్నట్లు ఎస్ఐ జి.లక్ష్మణ రావు శనివారం తెలిపారు. పేకాట ఆడుతున్నవారిని అదుపులోకి తీసుకున్నామన్నారు

# రైతులపై దాడికి నిరసనలు




సబ్బవరం : రైతుల పై దాడికి సీపీఎం ఆధ్వర్యంలో నిరాశనలు మండల కేంద్రంలో ఎన్టీఆర్ సర్కిల్‌లో సీపీఎం మండల నాయకురాలు సత్యవతి ఆధ్వర్యంలో రైతు సమస్యలను రాష్ట్ర దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంటు ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు. అయితే రైతుల పొలాల్లో మోటార్లు బిగించి బిల్లులు కట్టమని రైతులకు ఆందోళన గురిచేస్తున్నది, రైతు సమస్యలు పట్టించుకోకుండా వారి పై దాడి చేయడం తగదని ప్రశ్నించారు ఇప్పటికయినా ప్రభుత్వం రైతు సమస్యలను వారికి ఉచితంగా కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో ఎం.గౌరీష్, నూకరాజు, సత్యనారాయణ, అప్పలనాయుడు, బి.హేమంత్, వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాపాహోంలో 80మంది పిల్లలకు
# మాస్కులు, శానిటైజర్లు పంపిణీ




విశాఖపట్నం : రౌండ్ టేబుల్ ఇండియా ఒక మతేతర, రాజకీయేతర మరియు నాన్-సెక్టారియన్ సంస్థ, ఇది నిరుపేద పిల్లల విద్య కోసం మౌలిక సదుపాయాలను కల్పించడం పై ప్రధాన దృష్టి పెట్టింది. వాల్తేర్ రౌండ్ టేబుల్ 92 రౌండ్ టేబుల్ ఇండియా యొక్క అనుబంధ సంస్థ. ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో, మా రౌండ్ టేబుల్ వారోత్సవాలలో భాగంగా మొత్తం ఈ వారంలో సమాజ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తాము. ఈ సంవత్సరం, మేము ఈ క్రింది వాటిని నిర్వహించడం జరిగింది: 20,000 రూపాయల విలువైన వాటిని పోలీస్ బ్యారెక్స్ వద్ద గల పాపా హొమ్ లో నెలవారీ కిరాణా పంపిణీ చేసాము. వైజాగ్ వాలంటీర్లతో పాటు వైఎంసిఎ వద్ద గో గ్రీన్ చొరవలో భాగంగా బీచ్ క్లీన్ అప్ డ్రైవ్ చేయడం జరిగింది. 34 మంది దాతలతో ఎ.ఎస్.రాజా బ్లడ్ బ్యాంకు లో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. తారే జమీన్ పర్, జనరేషన్ యువ (మద్రిపాలెం) లో పిల్లల కోసం పెయింటింగ్ పోటీలు నిర్వహించాము. పాపా హొమ్ (సీతమ్మధార) లో 80 మంది పిల్లలు మరియు 20 మంది సిబ్బందికి మాస్క్ లు మరియు శానిటైజర్ లు పంపిణీ చేయడం జరిగింది.

## హరిపాలెంలో
# శ్రీ తులసి కళ్యాణమండపం



అచ్యుతాపురం : మండలంలో హరిపాలెం గ్రామంలో హరిపాలెం పాల ఉత్పత్తిదారుల సంస్థ విశాఖ డెయిరీ చైర్మన్ ల ప్రోద్బలంతో నిర్మించిన తులసి కళ్యాణమండపంను విశాఖ డెయిరీ బోర్డు డైరెక్టర్లు పిల్లా రమాకుమారి, మలసాల రమణరావు చేతులమీదుగా శనివారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో...

శరగడం ఈశ్వరరావు, శరగడం ఆదియమ్మ, మారిశెట్టి సూర్య నారా యణ, కాండ్రేగుల సూర్యనారాయణ, శరగడం అప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

# నిరాడంబరంగా సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్ వానపల్లి జన్మదిన వేడుకలు



విశాఖపట్నం : ప్రముఖ సమాజ సేవకుడు, సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్, 31 వ వార్డు (27వ వార్డు పాతది) టీడీపీ మాజీ వార్డు కార్పోరేటర్ వానపల్లి జన్మదిన వేడుకలు శనివారం నిరాడంబరంగా జరిగాయి. స్థానిక ప్రజలు, శ్రేయోభిలాషులు, అభిమానులు, సంఘ సేవకులు, వార్డు ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

సూర్యబాగ్ నివాసంలో రవికుమార్ తల్లి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. సూర్యబాగ్ ప్రజలు, మిత్రబృందం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కనకలదిబ్బ అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు పలకలు, స్కెల్స్, పుస్తకాలు, మాస్కులు, పెన్స్, పెన్సిల్స్ తదితర వస్తువులను పిల్లలకు అందజేశారు. వెంక టేశ్వర తియేటర్ జంక్షన్ లో రవికుమార్ మిత్ర ~బృందం, వార్డు ప్రజానీకం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. రవికుమార్ జన్మదినం సందర్భంగా నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు.

విజయభాను

## సంపాదకీయం

### జగిత్యాలలో.. జిగేలు రాణులు

సీతాకోకచిలుకలు..మనిషికి వరుసకు మేనత్తలు అవుతాయి. ఎందుకంటే, అతడికంటే ముందే, భూమిమీద ఉద్భవించాయి. ఆ ఎగిరే పూలు..పర్యావరణ మార్పులకు సూచికలు. జీవ వైవిధ్యానికి పంచప్రాణాలు. అందానికి చిరునామాలు. ఆకర్షణలో అయస్కాంతాలు! కాటుక వర్ణంలో కనిపించేవి కొన్నయితే.. అరుణవర్ణంలో మెరిసిపోయేవి మరికొన్ని! పసుపు ఛాయలో జిగేల్‌మనేవి కొన్నయితే.. మేఘవర్ణంతో ఆకట్టుకునేవి ఇంకొన్ని! ప్రకృతిలోని రంగులన్నీ సీతాకోక చిలుకమ్మకు అందమైన కోకలే!

సీతాకోకచిలుకలు స్వతహాగా కీటక జాతికి చెందినవి. తేనెటీగలు, చిమ్మెటలతోపాటు జీవ వైవిధ్యంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తాయి. వీటి జీవితకాలం తొమ్మిది నెలలు. అంటే, ఓ బిడ్డ తల్లి కడుపులో జీవం పోసుకుని.. ఈ ప్రపంచం మీదికి అడుగుపెట్టే సమయానికంతా ఓ సీతాకోక చిలుక జీవిత చక్రం పూర్తి అవుతుంది. అయితేనేం, బతికినంతకాలం ఆనందంగా బతుకుతాయి. పచ్చదనాన్ని ప్రేమిస్తాయి. ప్రాణవాయువంటే ప్రాణం ఇస్తాయి. వాటి జీవితంలో నాలుగు దశలు ఉంటాయి. మొదటిది లార్వా దశ. ఇది మొక్కల ఆకులను అంటిపెట్టుకుని ఉంటుంది. రెండోది కోశస్థ దశ. ఆరు నుంచి ఏడు రోజుల్లో ఒక నిర్మాణం ఏర్పడుతుంది. ఈ దశలో తన చర్మం ద్వారా శ్వాసిస్తుంది. దీన్నే గొంగళిపురుగు దశ అంటారు. ఈ దశలో కండ్లు ఏమంత ప్రభావవంతంగా ఉండవు. ఆకులను తిని తన పరిమాణాన్ని పెంచుకుంటుంది. మూడోది విశ్రాంత దశ లేదా ప్యూపా దశ. గొంగళి పురుగు తన చుట్టూ ఒక కోశాన్ని అల్లుకుంటుంది. మొక్కను గట్టిగా పట్టుదారంతో అంటిపెట్టుకుని ఉంటుంది. ప్యూపా దశ నుంచి గొంగళి పురుగు కాస్తా సీతాకోకచిలుకగా మార్పు చెందుతుంది. నాలుగోది ప్రౌఢ దశ. గొంగళి పురుగు కోశాన్ని తొలగించుకుని, చిన్న సీతాకోకచిలుకగా బయటికొస్తుంది. త్వరలోనే ఇది ప్రౌఢ సీతాకోకచిలుకగా మారుతుంది. ఆ దశలో సీతాకోక చిలుక మరింత అందంగా కనిపిస్తుంది. ఇవి వృక్ష సంపద వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి. ఎగిరే పూవులుగా గుర్తింపు పొందిన సీతాకోక చిలుకల ఉనికి సౌభాగ్యానికి చిహ్నం, స్వచ్ఛతకు ప్రతీక, పచ్చదనానికి సాక్షి సంతకం! ప్రపంచవ్యాప్తంగా 2,800 సీతాకోక జాతులు ఉన్నాయని శాస్త్రవేత్తల అంచనా. ఇందులో 80 శాతం జాతులు వృక్ష సంపదపై, మొక్కలపై ఆధారపడి జీవితాన్ని గడుపుతాయి. అయితే, సీతాకోక చిలుకలు సమశీతల మండలంలోనే అధికంగా జీవిస్తాయి. అలాగే ఉష్ణ మండలంలోని కొన్ని చోట్ల సైతం వీటి సంచారం ఉంటుంది. 200 మిలియన్ సంవత్సరాల క్రితం.. భూమిపై వృక్ష సంపద ఆవిర్భవించినప్పుడే సీతాకోక చిలుకలు సైతం అవతరించినట్లు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఎన్ని సీతాకోక చిలుకల జాతులు ఉంటే.. అంత వృక్ష సంపద అభివృద్ధి జరుగుతున్నట్టు! సీతాకోకలు అన్ని రకాల చెట్లపైనా గుడ్లు పెట్టవు, తమకు లవణాలను, మకరందాన్ని ఇచ్చే వృక్షాలపై మాత్రమే.. అదీ సమశీతల వాతావరణం ఉన్నప్పుడే గుడ్లు పెట్టి సంతానాన్ని వృద్ధి చేసుకుంటాయి. ఏ తల్లి దండ్రులైనా తమ పిల్లలు కాలుష్యపు జాడలేని వాతావరణంలో పుట్టి పెరగాలనే కదా కోరుకుంటారు! సీతాకోకమ్మ ఆశా అదే! కొన్నిరకాల వృక్షాలపై, కొన్ని జాతుల సీతాకోక చిలుకలే సంచరిస్తాయి. వాటి జీవితంలో చాలా క్రమశిక్షణ ఉంటుంది. సీతాకోక చిలుకలు వృక్ష ఫలదీకరణలో కీలక పాత్ర పోషిస్తాయి. ఒక పూవుమీది నుంచి మరో పూవుపైకి వాలుతూ ఉంటాయి. దీని వల్ల పరాగ సంపర్కం జరుగుతుంది. ఫలితంగా, పూలు ఫలదీకరణ చెంది కమ్మని ఫలాలను ఇస్తాయి. సీతాకోక చిలుకలు కనుక పూలపై వాలి పరాగ సంపర్కం చేయకపోతే, వృక్ష సంపద నశించిపోతుంది. ఈ లెక్కన జీవ, వృక్ష పరిణామంలో సీతాకోకచిలుకల పాత్ర అత్యంత కీలకమైంది. అనేక జీవుల్లానే.. సీతాకోక చిలుకలు సైతం వలస వెళ్తాయి. ఉత్తర అమెరికా ఖండం నుంచి దక్షిణ అమెరికా ఖండానికి, ఆపైన యూరప్‌కు సైతం వీటి ప్రయాణాలు జరుగుతాయని నిపుణులు పేర్కొంటున్నారు.

### ఓటరు నమోదు కార్యక్రమాన్ని సందర్శించిన తహశీల్దార్ వెంకటేశ్వరరావు

గొలుగొండ : మండలంలోని చీడిగుమ్మల, చోద్యం గ్రామాల్లో ఓటరు నమోదు కార్యక్రమాన్ని శనివారం తహశీల్దార్ వెంకటేశ్వరరావు సందర్శించారు. ఓటరు నమోదుపై సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే ఓటరు కార్డులో తప్పులు ఉన్నట్లు అయితే సవరణలు చేసే విధానాన్ని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కొండబాబు, వీఆర్వో రాజు, అప్పారావులు, బిఎల్ఓలు, వైసిపి నాయకులు బందల రాజు, సుర్ల బాబ్జిలు పాల్గొన్నారు.

### నియోజకవర్గ సమస్యలు పై

# గ్రీవెన్స్ నిర్వహించిన కె.కె.రాజు



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధిలోని అనేక రకాల సమస్యలు పై వచ్చే ప్రజలు కోసం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఉత్తర నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రోజంతా అందుబాటులో ఉండి ప్రజలు నుండి వచ్చే వినతులు స్వీకరించి సంబంధించిన అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.

మరికొన్ని సమస్యలు ఆయా శాఖలకు పంపించి త్వరలో పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు



*వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు కంట్రెడ్డి రామన్న పాత్రుడు ఆధ్వర్యంలో పూలే వర్ధంతి కార్యక్రమం పార్టీ కార్యాలయంలోనూ అనంతరం సెయింట్ ఆంథోని స్కూల్ జంక్షన్లో గల పూలే విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించిన జ్యోతీరావుపూలే సేవలను పలువురు కొనియాడారు.*

*ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్, మాజీ శాసన సభ్యులు మళ్ల విజయప్రసాద్, తైనాల విజయకుమార్ పార్టీ నాయకులు రవిరెడ్డి , పక్కి దివాకర్, బెహరా భాస్కరరావు,కోలా గురువులు,యతిరాజుల నాగేశ్వరరావు, అల్లంపల్లి రాజబాబు , పేర్ల విజయ్చందర్ విల్లూరి భాస్కర్రావు, పిల్లి సుజాత, బుగత నర్సింగరావు, బోని శివరామకృష్ణ , సాగరిక తదితరులు పాల్గొన్నారు.*

## 48వ వార్డులో జగనన్న తోడు



కంచరపాలెం : చిరువ్యాపారులకు వడ్డీ లేని రుణం రూ 10000/- లు చిన్న వ్యాపారుకలు ప్రైవేట్ ఫైనాన్స్ వాళ్ళ బారినపడి రోజు సంపాదనలో సగం వడ్డీలు కట్టుకొని ఇబ్బందులు పడుతున్న పరిస్థితులలో జగనన్న తోడు రూపంలో చిన్న వ్యాపారస్తుల కోసం వడ్డీలేని రుణంగా ఇస్తున్న రూ 10000/- లను వ్యాపారస్తులు సక్రమంగా వినియోగించుకోవాలని తెలియ చేయడం జరిగినది.

లబ్ధిదారు లందరికీ ఐడి కార్డులను నీలి రవి (ఇంచార్జ్) ఇవ్వడం జరిగినది.

కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ సతీష్,అడ్మిన్ యశోద, మహిళా పోలీస్ వెంకటలక్ష్మి, వాలంటీర్స్ పోలింగ్ బూత్ ఇంచార్జ్ లు డొప్ప శ్రీను, అనిల్,హేమంత్, అప్పలరాజు, శ్రీను పాల్గొన్నారు.

## సమయం (కవి సమయం)

### తెలుగు భాష

ప్రేమ చూపు మాటలతో తెలుగు భాష  
తెనుగు పదాలల్లికతో చనువులాట  
తేట తెలుగు కదలికలు నదములుగ  
తెలుగువారి నోట పదములు బాగ.  
ప్రతి యింట వారు ఆరాధన తెలుగు తల్లిని  
ప్రతి ఊరువారు భాషించే తెలుగు భాషని  
రాత - మాట- పాటలు తెలుగు కళలుగ  
తోరణాలు తోవలు - తెలుగు ముంగిట.  
శ్రీ కృష్ణ దేవరాయ తెలుగు సేవ  
మొల్లరాతలో తెలుగు మధురం  
భావకవిత స్వరాలు దేవులపల్లి  
తెలుగుపాట తీపిదనం సి.నా.రె.  
కూడికతో అక్షరాలు కుమ్మరించి  
కలంపట్టి చేతితో అక్షరపట్టి  
రాతిని మలిచి ప్రాణం పోసే  
అమరశిల్పి జక్కన చార్య.  
అచ్చ తెలుగు రూపకాలు  
రంగుల తైలం  
కుంచునుండి జారాడె బొమ్మల రూపం

రచన: మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

మాసం : కార్తీక ; తిథి : చతుర్థశి ప.12.09; కృత్తిక తె.6.06; సా.వ.4.53ల 6.38.

ఆదివారం 29-11-2020

**మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **వృషభం** : పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలో చనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించి నంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవ కాశాలు లభిస్తాయి. **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగి స్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపుల ు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరి స్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. **మీనం** :ఆడి టర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కు కుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి.

# దంత వైద్యుల సేవలను కొనసాగించాలి

- దంత వైద్యుల సేవలను పీహెచ్ లు, వైఎస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో కొనసాగించాలి

- జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతి - సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లాలని వేడుకోలు





విజయనగరం : కోవిడ్ విపత్తు సమయంలో ప్రాణాలను ఫణంగా పెట్టి విధులు నిర్వహించిన దంత వైద్యుల సేవలను పీహెచ్ లు, వైఎస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో కొనసాగించాలని వారంతా కోరుతున్నారు. రాష్ట్రంలో కోవిడ్ సమయంలో సేవలు అందించిన దంతవైద్యులంతా ఆంధ్రప్రదేశ్ డెంటల్ అసోసియేషన్‌ను స్థాపించి, తమ సమస్యలను జిల్లా అధికారులు, నేతలకు వినతిపత్రాలను అందజేసి, విన్నవించాలని నిర్ణయించారు. వచ్చే శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో సీఎం జగన్, సంబంధిత మంత్రి, ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తమ నిరుద్యోగిత, ఇతర సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను వేడుకున్నారు. ఇందులో భాగంగా విజయనగరంలో జిల్లాలో కోవిడ్ వేళ సేవలు అందించిన దంతవైద్యులంతా అసోసియేషన్‌గా ఏర్పడి, రెండు రోజులుగా జిల్లా కలెక్టర్, ఇతర జిల్లాస్థాయి వైద్యాధికారులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నేతలను కలిసి, వినతిపత్రాలను అందజేస్తున్నారు. ఈ మేరకు అసోసియేషన్ విజయనగర జిల్లా కోఆర్డినేటర్లు డాక్టర్ ఎ.వై. మైనా దీక్షిత్ (ఎగ్జిక్యూటివ్ మెంబర్) డాక్టర్ ఎన్. అనుదీప్ కుమార్, డాక్టర్ హెప్సీవా, డాక్టర్ అనిల్ ప్రకాష్, డాక్టర్ భాస్కర్, డాక్టర్ లతశ్రీ, నవీన్, దివ్య, నాగరాజు, కృష్ణ, వరుణ్, రవికుమార్, శ్యామల, భావన ఇతర దంత వైద్యులంతా జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహలాల్ (ఐఎఎస్),



డీసీహెచ్ఎస్ డాక్టర్ జీ, నాగభూషణ్, డీఎంహెవో డాక్టర్.ఎస్.వి.రమణ కుమారి సూపరెం బిండెంట్ డాక్టర్ కె. సతీరామరాజు, ఎమ్మెల్సీ కె.వీరభద్ర స్వామి, బొబ్బిలి ఎమ్మెల్యే వెంకట చిన్న అప్పలనాయుడు లను కలసి సమస్యను విన్నవించారు. ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రాలను ఇచ్చారు. దీనిపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు సానుకూలంగా స్పందించి రాబోతున్న శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తామని హామీ ఇచ్చారు.

# సమసమాజం కోసం పాటుపడిన మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే



గాజువాక: మహాత్మా జ్యోతిరావు పూలే 130వ వర్ధంతి సందర్భంగా విశాఖ పశ్చిమ నియోజక వర్గం సంఘసేవకులు పెద రెడ్ల నానాజి ఆధ్వర్యంలో శ్రీహరిపురం జీవీఎంసీ హై స్కూల్లో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. శనివారం నిర్వ హించిన ఈ కార్యక్రమంలో ఆయన బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ నాగభూషణం, నారాయణరావు, ప్రభాకరరావు, దున్న బుల్లి రాజు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు తప్పనిసరి



పరవాడ : పరవాడ గ్రామంలో బాయ్స్ హై స్కూల్ నందు కొత్తగా ఓటరు నమోదు శిబిరాన్ని మాజీ ఎం.పి.టి.సి. సభ్యులు సిరిపురపు అప్పలనాయుడు శనివారము సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని, ఓటర్ కార్డు లో పేర్లు, చిరునామాలో తప్పులు ఏమైనా ఉంటే గడువు ముగిసేలోగా సవరించుకోవాలని, ఓటర్ ఐడి కార్డులు పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలి అన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఓటర్ల నమోదు కార్యక్రమం ప్రారంభమైందని, వచ్చే ఏడాది జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండేవారిని ఓటర్‌గా నమోదు చేసేందుకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని చేపట్టారని, ఓటర్ల జాబితాలో పేరులేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. దరఖాస్తులను, అభ్యంతరాలను వచ్చే ఏడాది జనవరి 5 నాటికి పరిష్కరిస్తారని, జనవరి 14న తుది ఓటర్ల జాబితాలో పేర్లు సక్రమంగా ఉన్నాయో, లేదో సరి చూసుకుని జనవరి 15న ఎలక్షన్ కమిషన్ ఓటర్ల తుది జాబితాను ప్రకటిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రెడ్డి శ్రీనివాసరావు, సిరిపురపు అయ్యబాబు, వగ్రి హరి, కశిరెడ్డి నగేష్, పైల టీవీ అప్పారావు మద్రాపు ప్రసాదు తదితరుల పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు శిబిరాన్ని పరిశీలించిన

## పరవాడ మాజీ సర్పంచ్ చుక్క



పరవాడ : ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఓటరు నమోదు, మార్పులు చేర్పులు కోరుకు పరవాడ బాలుర ఉన్నత పాఠశాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిబిరంను పరవాడ మాజీ సర్పంచ్ చుక్కా రామునాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారు అందరూ కూడా ఓటరుగా నమోదు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా ప్రత్యేక సేవా కార్యక్రమం గ్రామ ప్రజలందరూ కూడా ఉపయోగించుకోవాలని ఓటరు జాబితాలో పేర్లు లేని వారు,మార్పులు, చేర్పులు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈనెల 28, 29 డిసెంబర్ 12, 13 తేదీల్లో పోలింగ్ కేంద్రాల వారీగా ప్రత్యేక ప్రధాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు అని ఆయా తేదీల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు కూడా అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు అందరూ అందుబాటులో ఉంటారు దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పరవాడ మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు కోరారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పరవాడ జగదీష్, పరవాడ విఆర్వో కమల, సచివాలయం సిబ్బంది ప్రియా తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ వైస్ ఛాన్సలర్ పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి కి

## అభినందనలు తెలిపిన మన్యాల శ్రీను



విశాఖపట్నం : ఆంధ్రాయూనివర్సిటీ పెర్మనెంట్ వైస్ ఛాన్సలర్ గా పదవి స్వీకరించిన సందర్భంగా ఈ రోజు పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి ని, రాష్ట్ర సీనియర్ నాయకులు బి.జాన్ వెస్లీ తో రాష్ట్ర కార్యదర్శి యువజన విభాగం మరియు 29వ వార్డు మాజీ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్ మరియు 29వ వార్డ్ వై.ఎస్ .ర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బొబొమల్లి, బొట్టా రాము మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ‘ఆణిముత్యానికే... అందలం’

## ఏయూ ఉపకులపతి.. ఆచార్య ప్రసాద్ రెడ్డికి

### అభినందనలు తెలియజేసిన 'విల్లూరి'




విశాఖపట్నం : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డికి.. ఎక్స్ వైసిపి యూత్ ప్రెసిడెంట్ విల్లూరి భాస్కరరావు అభినందనలు తెలియజేశారు. ఆచార్య ప్రసాద్ రెడ్డి నియామకం ‘శుభపరిణామం’అని అన్నారు. ‘ఆణిముత్యానికే అందలం’ అని వ్యాఖ్యానించారు.. ఆచార్య ప్రసాద్ రెడ్డి... క్రమశిక్షణకు మారుపేరు అని కొనియాడారు. రిజిస్ట్రార్ గా, రెక్టార్ గా, ఉపకులపతిగా..ఆయన విద్యార్థుల సంక్షేమం కోసం.. ఎన్నో మంచి నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం.. ఖ్యాతి ఖండాంతరాలకు.. తీసుకు వెళ్లడంలో ఆయన ఎంతగానో కృషి చేశారని శ్లాఘించారు.

# ఎస్‌ఆర్‌బిఎస్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా చండీయాగం



విశాఖపట్నం : ఎస్‌ఆర్‌బిఎస్‌ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీతమ్మదార లో మహా చండీ యాగం నిర్వహించారు ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ అధినేత మేడపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కరోనా మహమ్మారి వ్యాధి నుండి విశాఖ ప్రజలు బాగుండాలని ఈ చండీయాగం నిర్వహించినట్లు ఆయన అన్నారు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నట్లు కేరళ నుంచి వేద పండితులు నిర్ణయించామని ఆయన అన్నారు అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులకు 20 మందికి కి 10 కేజీలు చొప్పున రైస్ అందించడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ రామ్ కుమార్ రెడ్డి శ్యామ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వరి రైతుకు తీవ్ర నష్టం



తడిచిన వరి పంట

మాకవరపాలెం : నివర్ తుపాన్ వరి రైతులకు అపారమైన నష్టాన్ని మిగిల్చింది. మూడు రోజులుగా గాలులతో కూడిన వర్షాలకు వరి చేళ్లు నేలమట్టమయ్యాయి. మాకవరపాలెం, తామరం, కొండలఅగ్రహారం, గిడుతూరు, మల్లవరం గ్రామాల్లో పొలాలు నీటమునిగాయి. లచ్చన్నపాలెం, మరికొన్ని చోట్ల పంట కోత పూర్తయింది. అయితే ఆయా పనుల సైతం తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

# రైతుల ఖాతాలలో పంట నష్టపరిహారం జమ



అచ్యుతాపురం : అక్టోబరులో కురిసిన భారీవర్షాలకు పంట నష్టం జరిగిన రైతుల ఖాతాలలో పంట నష్టపరిహారం జమ అయినట్లు వ్యవసాయాధికారి పి రంగాచారి శనివారం తెలిపారు . పంట నష్టాన్ని వ్యవసాయశాఖ ద్వారా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించడంతో మండలంలో 10 గ్రామాలలో 225 మంది రైతులకు రూ . 6 ,86 ,490 జమ అయినట్లు ఆయన తెలిపారు. రైతులు బ్యాంకు లకు వెళ్లి నష్టపరిహారాన్ని తీసుకోవాలన్నారు .

# జ్యోతిరావు పూలే 130వ జయంతి



గోపాలపట్నం : సామాజిక కార్యకర్త బీసీ నాయకుడు జ్యోతిరావు పూలే 130 వర్ధంతిని 90 వార్డు వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు దొడ్డి కన్నా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తొంభయ్యవ వార్డు వైసిపి అధ్యక్షుడు చుక్క ప్రసాద్ రెడ్డి వార్డు ప్రధాన కార్యదర్శి దొడ్డిసతీష్ నగర ప్రధాన కార్యదర్శి వై వెంకట్ రావు సీనియర్ నాయకులు చుక్క పైడిరాజు, తంబి రెడ్డి, దాసు, హరిబాబు, నర్సింగరావు, కడితే రాజు, యూత్ అధ్యక్షుడు జశ్వంత్, మరియు చుక్కా రమణ పాల్గొన్నారు.

**IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE cum M.A.C.T., AT : VISAKHAPATNAM**
**M.O.P. 406/2019**

Between :
Koribilli Parvathi Devi @ Koribilli Parvathi ...Petitioner
And
1. Singamapalli Appa Rao
2. National Insurance Company Limited, Visakhapatnam. ...Respondents

**NOTICE**

To,
**Respondent No.1 :**
**Singampalli Appa Rao,** S/o.Demudu,
Hindu, aged about 37 years,
R/at.Flat No. 302, Tarakarama Enclave,
Marripalem Post, NAD,
Visakhapatnam. (Owner cum Driver of the Swift Maruti,
V XI bearing No.MH 16 BH 4052)

Please take notice that the above named petitioner herein has filed the above M.O.P. against you and another respondent claiming compensation and the matter stands posted to **18-12-2020** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **18-12-2020 at 10:30 A.M**. in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
**P.S.N. RAJU,**
**ARVIND DESHMUKH**
Advocates, Visakhapatnam.
Cell: 9848020777, 9346028070

**IN THE HON'BLE COURT OF THE XII ADDL.DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**A.S. 176/2015**

Between :
**Smt. Duvvi Venu** ... **Appellant**
And
**K. Krishna (Died) & 3 others** ... **Respondents**

**APPEAL NOTICE**

**To,**
**Respondent No.2 :**
**Smt. K.Lakshmi,** W/o.Late K.Krishna, Hindu, aged about 52 years, R/at. Q.No. 819/C, Near Central School, Thatichetlapalem, Visakhapatnam.
**Respondent No.3 :**
**Sri. K.Santosh Kumar,** S/o.Late K.Krishna, Hindu, aged about 22 years, R/at. Q. No. 819/C, Near Central School, Thatichetlapalem, Visakhapatnam.
**Respondent No.4 :**
**Sri. K.Krishna Kumar,** S/o.Late K.Krishna, Hindu, aged about 22 years, R/at. Q.No. 819/C, Near Central School, Thatichetlapalem, Visakhapatnam.

Notice is hereby given that the above named appellant filed the above appeal against the decree and judgement of the learned Hon'ble Court of VI Addl. Senior Civil Judge, Visakhapatnam, Dated 20-04-2015 made in O.S. 800 of 2004 and the same and the matter stands posted to 16-12-2020 for your appearance. The above mentioned respondents are therefore hereby directed to appear before the Hon'ble XII Addl. District Judge Court, at Visakhapatnam either in person or through duly instructed Advocate on 16-12-2020 at 10:30 A.M to answer all material questions failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
**B.V. RAMANA**
Advocate
Visakhapatnam
Cell : 9885101072

**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE cum M.A.C.T., AT : VISAKHAPATNAM**
**M.V.O.P.441/2019**

Between :
**Polavarapu Govardhini** **...Petitioner**
And
**1. Sri Nanipalli Rama Krishna**
**2. Sri N.V. Nagendra**
**3. Oriental Insurance Company Ltd., Rep. by its Divisional Manager, Dabagardens, Visakhapatnam. ...Respondents**

**NOTICE**

**To,**
**Respondent No.1:**
**Sri Nanipalli Rama Krishna,** S/o. Krishna, Hindu, aged 36 years, R/at. D.No. 22-81-2/4C, Dayal Nagar, Pedagantyada, Visakhapatnam. (Driver of the Hyundai Verna bearing Reg. No.AP10 AQ 4328)
**Respondent No.2 :**
**Sri N.V. Nagendra,** S/o. Venkata Rao, Hindu, aged 40 years,R/at. D.No.53-38-5, K.R.M. Colony,Seethammadhara, Visakhapatnam. (Owner of the Hyundai Verna bearing Reg. No.AP10 AQ 4328)

Please take notice that the above named petitioner herein has filed the above M.V.O.P. against both of you for claiming compensation and the matter stands posted to **17-12-2020** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **17-12-2020 at 10:30 A.M.** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
**K. SITA LAKSHMI,**
Advocate
Visakhapatnam.
Cell : 9848046950

**In the Honourable Court of II senior civil Judge at Visakhapatnam**
**O.S.35/2018 I.A. 547/2018**

**Between :**
**Garikana Lakshminarayana** **...Plaintiff**
**And**
**Vaddadi Mani**
**Vaddadi Kalyana Ganesh**
**Vaddadi Gayatri Bhavani** **...Respondents**

Take notice that the above O.S.35/2018 I.A.547/2018 filed by the plaintiff has instituted the above suit against you. you are here by summoned to Appear in the above court in persons (or) through pleader duly instructed and this matter stands posted 1**4-12-2020 at 10.30 A.M** for your appearance in default of your appearance on that day. The suit will be heard and determind in your absence on the material available in the court.

**THADI PADMANABHA SWAMY**
**4,29 Sundar Nagar,**
**Old dairy form,**
**Visakhapatnam-530040**
Visakhapatnam **cell No : 9381222094**
29-11-2020 **9542561110**

**IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**O.S.1554/2019**

Between:
Bonela Rajesh ...Plaintiff
And
Kuriti Appanna ... Defendant

**SUMMONS**

To,
**The Defendant :**
**Kuriti Appanna,** S/o. Late Surappadu,
D.No.58-11-41, 2nd Floor, S.D.R.L. Residency,
Backside of Ramalayam, New Karasa,
Visakhapatnam-530009

Please take notice that the above suit is filed against you for recovery of amount on the strength of a promissory note. The said matter stands posted to **21-12-2020** for your appearance. If you have any objection you may attend either personally or through an Advocate before the above said Court at **10:30 A.M on 21-12-2020,** failing which the matter will be decided exparte in your absence.

(By Order of the Hon'ble Court)

**KILLI KUMAR**, Advocate
D.No.5-74, Netaji Street,
Gopalapatnam. Visakhapatnam-27
Cell: 9030172491

## జనసేన పార్టీ కార్యాలయంలో
# మహాత్మా జ్యోతిరావుపూలే 130వ వర్ధంతి



గాజువాక : మహాత్మా జ్యోతిరావు పూలే 130వ వర్ధంతి సందర్భంగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం జింక్ గేట్ వద్ద గల జనసేన పార్టీ కార్యాలయం లో నియోజకవర్గం నాయకులు పీలా రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉత్తరాంధ్ర లీగల్ సెల్ ఇంఛార్జి అంగ దుర్గా ప్రశాంతి , 60వ వార్డ్ అభ్యర్థి మొజ్జాడ చంద్ర మౌళి, 61వ వార్డ్ అభ్యర్థి నొట్ల రామచంద్ర కళ, 40వ వార్డ్ అభ్యర్థి కంటంరెడ్డీ శివ శంకర్, జనసైనికులు కోటా శ్రీనివాస్, సత్తిబాబు, రమేష్, వెంకీ, గోరిపుటి శివ, లోవరాజు, కళ్యాణ్, శివ తదితర పాల్గొన్నారు.

## వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా
# రైతుల పోరాటానికి సీపీఎం సంఘీభావం
### దివిలి సెంటర్ లో ప్రదర్శన, సభ




పెద్దాపురం : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాపితంగా రైతులు ఇచ్చిన పిలుపులకు సంఘీభావంగా సిపిఎం ఆధ్వర్యంలో చంద్రమాంపల్లి, దివిలి లో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం దివిలి మార్కెట్ సెంటర్ లో సిపిఎం రూరల్ శాఖ కార్యదర్శి కేదారి నాగు అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు సిరపురపు శ్రీనివాస్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేస్తున్నామనే పేరుతోకార్పోరేట్ లకు ఊడిగం చేసే చట్టాలను కేంద్రంలోని బిజెపి చేసేసిందని అన్నారు. ఎమ్.ఎస్ స్వామినాధన్ చెప్పిన్నట్టు పంటల పెట్టుబడికన్నా 50 శాతం అధనంగా గిట్టుబాటు ధర కల్పిస్తామని బిజెపి ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పారని కానీ వ్యవసాయ చట్టలంలో ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. కేంద్రంకి ప్రజలందరూ తమ నిరసన తెలియజేయడానికి డిల్లీకి వెళ్తుంటే దారుల వెంట బారికెడ్లు, బండరాళ్ళు వేసి, కంటైనర్ లు వేసి అడ్డు పడడం అంటే రైతులను ఉగ్ర వాదులుగా బిజెపి చూస్తుందా అని ప్రశ్నించారు. రైతుల పోరాటానికి ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో...

మాగాపు నాగు, డి.కృష్ణ, ఆర్. వీర్రాజు, క్రాంతి కుమార్, బేబి, డి.శ్రీను, చక్రరావు, నంగదేష్ తదితరులు పాల్గోన్మారు.

# ఘనంగా జ్యోతీరావ్ పూలే 130వ వర్ధంతి వేడుకలు



అన్నవరం...... తూ.గో.జిల్లా అన్నవరంలో జ్యోతీరావ్ పూలే 130వ వర్ధంతి సందర్భంగా స్ధానిక తెలుగుదేశం పార్టీ బీసీ మరియు ఎస్సీ నాయకులు పూలే విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బహుజన దళితల విముక్తికై పోరాట బాట వేసిన మహాత్ముడని, స్త్రీ విద్యకై బాటలు వేసిన మహ నీయులని, అంట రానితనాన్ని పార ద్రోలడానికి విద్య ఒక్కటే మార్గమని తెలియజేశారు. .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మెరపల. నర్సయ్య, రాజాల. చిట్టిబాబు, సరమర్ల. మధుబాబు, కడుపుకట్ల. కృష్ణ,రాయి. శ్రీనివాస్, అమలాపురం. సత్తిబాబు, ఇనకోటి.వీరబాబు, సిద్దా.బాబురావు, రాయి. లోవరాజు, పండుగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సి భవనాలకు
# మరమ్మత్తు పనులు

కొయ్యూరు : జిల్లాలోని 39 పిహెచ్‌సి భవనాలకు మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు పాడేరు ఇన్‌చార్జ్ ఈఈ వేణుగోపాలరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశ్శాఖ రూ.20.21 కోట్లు మంజూరు చేయగా, దీనిలో 30 శాతం నిధులను వైద్య పరికరాల కొనుగోలుకు పిహెచ్‌సిల ఖాతాలో జమ చేశామన్నారు. మిగిలిన నిధులతో పిహెచ్‌సిల భవనాలకు మరమ్మత్తులు, అభివృద్ధి పనులు చేస్తున్నట్టు చెప్పారు. నాతవరం మండలంలో రూ.1.9 కోట్లతో నూతన పిహెచ్‌సి భవన నిర్మాణం జరుగుతుందన్నారు. రోలుగుంటలో రూ.1.33 కోట్లు, మాకవరపాలెంలో రూ.1.49 కోట్లు, మాడుగులలో రూ.1.29 కోట్లు, గొలుగొండలో రూ.1.76 కోట్లు, రావికమతంలో రూ.45లక్షలు, జికెవీధిలో రూ.3.23 కోట్లు, చింతపల్లిలో రూ.25లక్షలు, హుకుంపేటలో రూ.1.3 కోట్లు, పెదబయలులో రూ.1.11 కోట్లు, ముంచంగిపుట్టు రూ.61లక్షలు, కొయ్యూరులో రూ.2.47 కోట్లతో పనులు జరుగుతున్నాయని, వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఈఈ వివరించారు.

## 70 72వ వార్డులో
# శంకుస్థాపన కార్యక్రమాలు



పెందుర్తి : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 70 వార్డు ఎల్ ఎన్ నగర్ ఎన్‌ఏడి లేఅవుట్ సుజాతనగర్ లో 67.50 లక్షల వ్యయంతో పార్కు నిర్మాణానికి పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అదీప్ రాజు శంకుస్థాపన చేశారు అలాగే 72వ వార్డు షిప్ యార్డ్ కాలనీ ప్రహరీ నిర్మాణానికి 18 లక్షల వ్యయంతో ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో స్థానికులు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అప్పన్నను దర్శించుకున్న
# వైసీపీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



సింహాచలం : తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ఎమ్మెల్యే మరియు కాపు కార్పొరేషన్ చైర్మన్ శ్రీ జక్కంపూడి రాజా సతీ సమేతంగా శనివారం సాయంత్రం సింహాద్రి నాథుని దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులు మరియు పి ఆర్ ఓ తుల రాము ఆలయ మర్యాదలతో దర్శనం చేయించి ప్రసాదం అందజేశారు.

## ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం
# తనకు భగవంతుడు ఇచ్చిన వరం



విశాఖపట్నం : ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం తనకు భగవంతుడు ఇచ్చిన వరం అని వైఎస్ఆర్సిపి 32 వార్డు నాయకుడు కందులనాగరాజు అన్నారు

శనివారం వార్డ్ పరిధిలో బొడ్డేటి వారి వీధిలో బొడ్డేటి పద్మావతి అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్నీ నాగరాజు పరామర్శించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.ఆమె భర్త వెంకటరమణకు ఆర్థిక సహాయం చేసి నేను ఉన్నాను అని భరోసా ఇచ్చారు.

అనంతరం నాగ రాజు మాట్లాడుతూ చలికాలం మొదలైందని సీజన్ వ్యాధులు చుట్టు ముట్టే అవకాశం ఎక్కు వగా ఉండటంతో ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నాగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



అచ్యుతాపురం : మండలంలో కొండకర్ల ఆదర్శ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు మహాత్మా జ్యోతి రావు పూలే 130 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే భారత సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త , మానవతావాది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తురాయి సత్యనారాయణ, మారిశెట్టి వెంకటప్పారావు, కొణతాల సోమశేఖర్, అద్దేపల్లి విజయ్ తదితరులు ఉన్నారు.

# బీజేపీ ప్రశిక్షణా తరగతులు



పరవాడ : పెందుర్తినియోజకవర్గం బారతీయ జనతాపార్టీ చినముషిడివాడలో గల శ్రీలక్ష్మీ కళ్యాణమండపములో ప్రశిక్షణాతరగతులు 26.27.తేదిన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అనకాపల్లి పార్లమెంటురీ అధ్య క్షులు గండి సత్యనారాయణ విశాఖ పార్లమెంటు జిల్లాఅధ్యక్షులు రవీందర్ రెడ్డి అధ్యక్షతన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పెందుర్తి కన్వీనర్ మంగయ్యానాయుడు. కోకన్వనర్ మరియు పరవాడ మాజీ జడ్పిటిసి సభ్యులు బొద్దపురమణగ మరియు జివిఎమ్‌సి వార్డు అధ్యక్షులు.మండల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మోడీ ఆశయాలు నచ్చి కొందరుపార్టీలో చేరారు వారికి పార్టీ కండవాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు వచ్చిన ప్రతీ నాయకులకు కార్యకర్తలకు కోకన్వ నర్ బొద్దపు వెంకటరమణ మాస్కులు పంచుతూ కరోనా వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ తీసుకుని కరొనా మహమ్మారిని పారతోలాలని కోరారు.

## చేయూత పథకం కింద
# 70 మందికి ఆర్థిక సహాయం




సరుకులు అందజేస్తున్న దృశ్యం

గొలుగొండ : గొలుగొండ మండలంలో చేయూత పథకం కింద కిరాణా వ్యాపారం చేసే మహిళలు 70 మందికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని వెలుగు ఏపిఎం గోవిందరావు తెలిపారు. శనివారం గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామంలో చేయూత పథకం కింద ఏర్పాటైన కిరాణా షాపును సందర్శించి సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన 18750 రూపాయలు ఆర్థిక సాయంతో పాటు బ్యాంకుల ద్వారా ఒక్కొక్కరికి 56250 రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కిరాణా షాప్ లను, హెచ్‌యుఎల్, రిలయన్స్, ఐటిసి తదితర కార్పొరేట్ షాపులతో అనుసంధానం చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో...

సొసైటీ అధ్యక్షులు కశిరెడ్డి సత్యనారాయణ, ఎంపిటిసి అభ్యర్థి లెక్కల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత



గాజువాక : పెదగంట్యాడ దయాల్ నగర్ ప్రాంతంలో ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన 3టన్నుల రేషన్ బియ్యాన్ని సర్కిల్3 పౌరసరఫరాల అధికారులు, పోలీసులు శనివారం పట్టుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పేద బలహీన బడుగు వర్గాల ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన తెల్లకార్డుల దారులకు సబ్సిడీ బియ్యం అందజేయడం తెలిసిందే. అయితే రేషన్ బియ్యాన్ని లబ్దిదారులకు ఇవ్వకుండా చౌక దుకాణాల డీలర్లు అక్రమాలకు పాల్పడుతూ బియ్యాన్ని పక్క దారి పట్టిస్తు అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారు. గాజువాక సర్కిల్ 3 పరిధిలో తరుచు నెలకు వందల టన్నుల బియ్యాన్ని నిలవ చేస్తూ పక్కదోవ పట్టిస్తున్నారని సమాచారం మేరకు నిఘా పెట్టిన న్యూ పోర్ట్ పోలీసులు,పౌర సరఫరాలాశాఖ అధికారులు శనివారం పెదగంట్యాడ దయాల్ నగర్ గోడౌనులో అక్రమంగా నిల్వ ఉంచిన మూడు టన్నుల రేషన్ బియ్యాన్ని ఇంట్లో నిల్వ ఉంచిన ఇంటి యజమానితో పాటు, బియ్యం వ్యాపారి మహేష్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. సర్కిల్ 3 కి చెందిన ప్రాంతాల్లో తరచూ ఆటోలు. వేన్లు మొదలైన వాహనాల్లో గాజువాక నుండి పలు ప్రాంతాలకు అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా సర్కిల్ 3 అధికారులు, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు రేషన్ డిపో లపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని,నిర్వహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరతున్నారు.

# కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన మహాత్ముడు

- మహాత్మా జోతీరావ్ పూలేకు వర్ధంతి ఘన నివాళులు
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభినవ జోతిరావుపూలే
- కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్



విశాఖపట్నం : స్థానిక గ్రీన్ పార్క్ హెూటల్ కూడలి లో గల మహాత్మా జోతిరావు పూలే విగ్రహానికి ఆయన వర్ధంతి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సనపల రవీంద్ర భరత్ పూల మాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా రవీంద్ర భరత్ మాట్లాడుతూ మహాత్మా జోతీరావు పూలే సత్య సడక్ ని స్థాపించి బడుగు బలహీవర్గాల పైన కుల వివక్షకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేస్తూ ఆయన రచనలు ద్వారా బీసీ ల అభివృద్ధికి కృషి చేశారు అని అన్నారు ఆ మహానుభావుడు మార్గంలోనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు సైతం బీసీ సంక్షేమ కోసం తపిస్తూ అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి 20 వ శతబ్దాపు అభినవ జోతి రావుపులే గా నిలిచారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే ఆదర్శనీయుడు



కాకినాడ : అట్టడుగు వర్గాల అభ్యున్నతికి తన జీవితాంతం కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావుపూలే అని మత్స్య కార నాయకుడు చోడిపల్లి సతీష్ అన్నారు.శనివారం జ్యోతి రావు పూలే130వ వర్ధంతి సంద ర్భంగా అంబేద్కర్‌భవన్ ఆవ రణలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి స్మృత్యాంజలి ఘటించారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ యువత జ్యోతిరావు పూలే జీవితం ఆద ర్శంగా తీసుకొని జీవించా లన్నారు. అనంతరం కాకినాడ నగరంలో నిరాశ్రయులైన యాచకులకు ప్రస్తుత శీతాకాల దృష్ట్యా చలి నుండి కాపాడుకోవడానికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్.రాజు, జి.ధనరాజ్,ఎమ్.రమణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి

సామర్లకోట పిఏసీఎస్ అధ్యక్షులు దవులూరి దొరబాబు



పెద్దాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమపథకాలు అందే విధంగా కృషి చేస్తున్నారని సామర్లకోట పిఏసీఎస్ అధ్యక్షులు దవులూరి దొరబాబు అన్నారు.శనివారం పెద్దాపురం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రమణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జగనన్న తోడుపథకం ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న దొరబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాద యాత్రలో చిరు వ్యాపారుల కష్టాలను చూసి మా ప్రభుత్వం వస్తే చిరు వ్యాపారస్తులను ఆర్థికంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన హామీకి అనుగుణంగా ఈరోజు జగనన్న తోడు పథకం ద్వారా రాష్ట్రంలో 10 లక్షల మంది చిరు వ్యాపారులకు మరియు సంప్రదాయ వృత్తి దారులకు సుమారు 1000 కోట్ల రూపాయల మేర ఎటువంటి పూచీకత్తు లేకుండా ఒక్కొక్కరికి రూ.10 వేలు బ్యాంకు ద్వారా సున్నా వడ్డీకే అందజేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో జగనన్న తోడు కార్యక్రమం ద్వారా రూ.2 కోట్ల 85 లక్షల 60 వేల రుణాలు బ్యాంకులు మంజూరు చేశాయని, దీని ద్వారా నియోజకవర్గంలో 2856 లబ్దిదారులు ఆర్థిక సాయం పొందుతున్నారని చెప్పారు. లబ్దిదారులు బ్యాంకు రుణాలు సక్రమంగా చెల్లిస్తే మరింత ఎక్కువ రుణం పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ పథకం ద్వారా చిరు వ్యాపారులకు అధిక వడ్డీ వసూలు చేస్తున్న వడ్డీదారుల నుండి విముక్తి ఉంటుందని తెలిపారు. జగనన్న తోడు పథకానికి నియోజకవర్గంలో సంబంధిత అధికారులు, బ్యాంకులు సంపూర్ణ సహకారాన్ని అందించినందుకు వారిని అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎంపిడిఓ రమణారెడ్డి మాట్లాడుతూ పెద్దాపురం మండలంలో 22 సచివాలయాలకు 1096 లబ్దిదారులకు గాను రూ.1,09,60,000 లను పెద్దాపురం పట్టణంలో 14 సచి వా లయాలకు గాను 423 లబ్దిదారులకు రూ.42,30,000 , సామర్లకోట మండలంలో 21 సచివాలయాలకు గాను 973 లబ్దిదారులకు రూ.97,30,000, సామర్లకోట పట్టణంలో 15 సచివాలయాలకు గాను 364 లబ్దిదారులకు రూ.36,40,000 లబ్ది పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ సురేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే అధికారులందరు పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సూర్యనారాయణ, బ్యాంకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న తోడు పథకానికి సంబంధించిన ముఖ్యమంత్రి లేఖను ఎంపిడిఓ రమణారెడ్డి చదివి వినిపించారు. అనంతరం లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం తహశీల్దార్ శ్రీదేవి, ఈవోపీఆర్డీ హిమ మహేశ్వరి, లబ్దిదారులు, బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణం, ప్రజల్లో చైతన్యం కలిగించే మహాత్ముడు

- మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్







మద్దిలపాలెం : వైసీపీ నగర కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వివిధ నియోజకవర్గ ఇంఛార్జీలు, మాజీ mla లు, బీసీ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, బీసీ నాయకులు, వైసీపీ శ్రేణులతో నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ ఘనంగా నివాళులర్పించారు. సమాజ నిర్మాణానికి, ప్రజల్లో చైతన్యం కల్పించి ఆనాటి నుండి నేటి వరకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా సీఎం జగన్మోహన్ రెడ్డి 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం గ్రీన్ పార్క్ హెూటల్ దగ్గర గల జ్యోతిరావు పూలే విగ్రహానికి వైసీపీ శ్రేణులతో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ గారు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# రైతులపై కేంద్ర ప్రభుత్వ దమనకాండకు నిరసనగా

## కలెక్టరేట్ వద్ద సిఐటియు ధర్నా




కాకినాడ : వ్యవసాయాన్ని కార్పొరేట్ లకు అప్పగించే చట్టాలు రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలియచేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వ దమనకాండను ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కలరాజ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుమలశెట్టి నాగేశ్వరరావులు మాట్లా డుతూ మోడీ అధికారంలోకి వచ్చే ముందు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రగల్భాలు పలికారని ఆచరణలో రైతులను ముంచేస్తున్నారని విమర్శించారు. ఈ కాలంలో రైతుల ఆత్మహత్యలు నివా రించే చర్యలు చేపట్టకుండా వ్యవసాయాన్ని పూర్తిగా కార్పొరేట్ లకు అప్పగించే పనిలో ఉన్నారని పేర్కొన్నారు. కరోనా సమయంలో జనమంతా కష్టాల్లో ఉంటే రైతులను దెబ్బకొట్టి, ఆహార కొరత సృష్టించి, నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెంచే విధంగా 3 చట్టాలు పార్లమెంటు ఆమోదం పొందాయన్నారు.రాష్ట్రంలో అధికార వైఎస్సార్‌సీపీ ప్రతిపక్ష తెలుగు దేశం పార్టీలు ఇక్కడ ఒకరినొకరు విమర్శించు కుంటున్నా పార్లమెంటులో ఇద్దరూ కలిసి బిజెపి తెచ్చే చట్టాలకు ఓట్లు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. రైతుల శ్రేయస్సు పట్ల చిత్తశుద్ధి ఉంటే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలన్నారు. రైతు సమస్యలపై ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించాలన్నారు.కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, రుణాలు, సబ్సిడీలు అందించాలన్నారు.రైతులు ఒంటరిగా లేరని దేశ ప్రజలంతా రైతులకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. కార్మిక కర్షక ఐక్యత తోనే దేశాభివృద్ధి సాధ్యం అవుతుందని సిఐటియు పిలుపునిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మోర్త రాజశేఖర్, సిఐటియు సీనియర్ నేత దువ్వ శేషబాబ్జీ, జిల్లా అధ్యక్షురాలు ఎం.వీరలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకట రమణ, నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు,కె. సత్తిరాజు,రాణి, తుపాకుల వీర్రాజు, వర్రే రమణ, వెలుదూటి ప్రసాద్, స్వామి, వీరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహ్మాత జ్యోతి రామ్ పులే



కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయులని అన్నారు. 1873 సెప్టెంబరు 24న , పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడని, అణగారిన వర్గాల

గాజువాక: పెదగంట్యాడ స్వతంత్ర నగర్లో 76 వ వార్డ్ వైఎస్ ఆర్ సిపి అభ్యర్థి దొడ్డి రమణ ఆధ్వర్యంలో జ్యోతి రామ్ పులే 130 వ వర్థితి కార్యక్రం నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమం ముఖ్య అతిధిగా రాష్ట్ర ఎస్సి ఎస్టి ప్రధాన కార్యదర్శి మర్దిపుడి పరదేశి విచ్చేసి పులామాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరామ్ పులేని జోతిబా పూలే అని కూడా పిలువబడే జ్యోతిరావు గోవిందరావు పులే ఒక భారతీయ సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త, మహారాష్ట్రకు చెందిన రచయిత. అతను కులం పేరుతో తరతరాలుగా, అన్నిరకాలుగా అణచివేతకుగురెట్కన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు అని చేసిన సేవలను కొనియాడారు. అన్నారు. దొడ్డి రమణ మాట్లాడుతూ భారతదేశంలో అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చునని తెలిపిన మహెూన్నత వ్యక్తి అని అన్నారు.అతను, అతని భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచి, మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించడాని అన్నారు. పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848 లో పూనాలో ప్రారంభించాడని అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడని తెలిపారు. అనంతరం పేద మహిళలకు పండ్లు ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు నక్క వెంకటరమణ,మంత్రి మంజుల,పూడి శాంతి,శాంతి కుమారి,సన్యాసిరావు,అండిబోయిన సన్నీ,గాలి బాబురావు,సుధా,నాయుడు,కాకుల మురళి,నెల్లం వెంకట రావు, చైతన్య,రామారావు, శివకుమార్, నవీన్,జగదేశ్,ప్రసాద్,ములకలపల్లి వెంకటేష్ తదితరులు పోలోగొన్నారు.

## తాండవ జలాశయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే గణేష్



తాండవ జలాశయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

నాతవరం : నివర్ తుపాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ పరిశీలించారు. శనివారం ఆయన నాతవరం మండలం మాధవనగరం గ్రామంలో నివర్ తుపాన్ కారణంగా నష్టపోయిన పంటలను ఆయన స్వయంగా పరిశీలించారు. పంట నష్టంపై ఏవోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇప్పటి వరకు 600 ఎకరాల పంట నష్టం జరిగినట్లు గుర్తించినట్లు ఏఒ ఎమ్మెల్యేకు వివరించారు. అంతకు ముందు తాండవ జలాశయాన్ని సందర్శించి నీటిమట్టంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో మరెన్ని తుపాన్ల హెచ్చరికలు ఉండటంతో అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జానకమ్మ, ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు, మండల వైసిపి అధ్యక్షులు శెట్టి నూకరాజు, నాయకులు పైల సునీల్, పైల పోతురాజు, సిద్దాబత్తుల రమణ, మైనం బాబు, షేక్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

## - స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి



హైదరాబాద్ : హిందూ ధర్మంలో గోమాతకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి. గోవును పూజిస్తే ముక్కోటి దేవతలను పూజించినంత పుణ్యం దక్కుతుందని చెప్పారు. భారతావనిలో పాలకులు గోమాత ప్రాశస్త్యాన్ని గుర్తించి జాతీయ ప్రాణిగా ప్రకటించాల్సిన అవసరముందని, అలాంటి నిర్ణయం చేపడితే గో సంరక్షణ సాధ్యపడుతుందని వివరించారు. హైదరాబాదు జియాగూడలో సద్గురు సమర్ధ నారాయణ ఆశ్రమం నిర్వహణలోని కామధేను గోశాలను స్వామి స్వాత్మానందేంద్ర శనివారం సందర్శించారు. గో సంరక్షణ కోసం ఆ సంస్థ చేపడుతున్న చర్యలను అభినందించారు. సంస్థ నిర్వాహకులు 30 గోవులను పాడి రైతులకు స్వామీజీ చేతులమీదుగా పంపిణీ చేసింది. ఆ మేరకు స్వామి స్వాత్మానందేంద్ర రైతులకు సర్టిఫికేట్లను అందజేసారు. సమర్ధ కామధేను గోశాలలో ఇప్పటివరకు 5500 గోవులు సంరక్షించబడటం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ సద్గురు సమర్ధ కామధేను గోశాల సేవలు ఆదర్శనీయమన్నారు. గృహ సముదాయాలు, అపార్ట్‌మెంట్ల వద్ద గోవుల పోషణ చర్యలు చేపట్టాల్సిన అవసరముందని హితవు పలికారు.





**కోకాపేటలో నిర్మాణమవుతున్న విశాఖ శ్రీ శారదాపీఠం ఆశ్రమ పనులను పరిశీలించిన ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి**



*మహాత్మా జ్యోతిరావు పూలే 130 వ వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం ఏపిఈపిడిసిఎల్ కార్పోరేట్ కార్యాలయ ప్రాంగణంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సంస్థ డైరెక్టర్లు కె.రాజబాపయ్య, బి.రమేష్ ప్రసాద్, డి.చంద్రం, సిజీయంలు ఓ.సింహాద్రి, ఆర్.శ్రీనివాసరావు, ఎన్.గంగాధర్, ఆర్.ఎస్.వి.కృష్ణమోహనరావు, సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ డి.ధర్మారావు, రాష్ట్ర బిసి విద్యుత్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలాకి శ్రీనివాసరావు, కార్పోరేట్ కార్యాలయ సిబ్బంది.*

## వీసీ ప్రసాదరెడ్డిని అభినందించిన ఐఎస్‌టిడి సభ్యులు



ఆంధ్రవిశ్వదవిద్యాలయం : ఉపకులపతిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని ఇండియన్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్ విశాఖ చాప్టర్ సభ్యులు అభినందించారు. శనివారం సాయంత్రం ఆయన కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. కార్యక్రమంలో చాప్టర్ చైర్మన్ ఓఆర్ఎం రావు, కార్యదర్శి జి.శ్రీధర రెడ్డి(మిలీనియం), రీజినల్ వైస్ ప్రెసిడెంట్ ఆచార్య సాంబశివ రావు, జాతీయ కమిటీ సభ్యులు డాక్టర్ మురళీధర్, శ్రీనివాస ఠాగూర్, సభ్యులు డాక్టర్ అంజన, సంతోష్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.



**ఆంధ్రా యూనివర్సిటీ ఉప కులపతి గా నియమితులైన ఆచార్య ప్రసాదరెడ్డి ని కలిసి అభినందనలు తెలిపిన అనకాపల్లి శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్**

# హెచ్.పి.సి.ఎల్. తో అవగాహన ఒప్పందం

- బి.పి.ఎల్. క్రింద గల పేదలకు చెత్తను వేరుచేసి అందించేందుకుగాను 3 రకాల డస్ట్‌బిన్ లు పంపిణీ
- నగర పరిధిలోగల వార్డులలో పారిశుధ్య పనులు నిమిత్తం పుష్ కార్ట్‌లు పంపిణీ



విశాఖపట్నం : నగర పరిధిలో కార్పొరేషన్ చేపడుతున్న స్వచ్ఛ సర్వేక్షణ్, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య పరిరక్షణ వంటి అనేక కార్యక్రమాలను ఆర్ధికంగా సహాయ సహకారాలు అందించేందుకుగాను, హెచ్.పి.సి.ఎల్.(విశాఖ రిఫైనరీ) వారు కార్పోరేట్ సామాజిక బాధ్యత కింద ఒక కోటి రూపాయలు మంజూరు చేయుటకుగాను నగర పాలక సంస్థ కమిషనర్ డా. జి. సృజనతో అవగాహన ఒప్పందం చేసుకొని, ఒప్పంద పత్రాలను మార్చుకొన్నారు.

ఒప్పందంలో భాగంగా, బి.పి.ఎల్. క్రిందగల పేదలకు చెత్తను వేరుచేసి అందించేందుకుగాను 3 రకాల డస్ట్ బిన్ లు పంపిణీ, నగర పరిధిలోగల వార్డులలో పారిశుధ్య పనులు నిమిత్తం పుష్ కార్ట్ లు పంపిణీ, ప్లాస్టిక్ క్రషింగ్ మిషన్లు కొనుగోలు మొదలగు కార్యక్రమాలు జివిఎంసి ద్వారా చేపట్టడానికి హెచ్.పి.సి.ఎల్. కుదుర్చుకున్న ఒప్పందంలో గల మొత్తాన్ని వినియోగిస్తారు.

ఈ కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన, అధనపు కమిషనర్ డా. వి. సన్యాసిరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కె.ఎస్.ఎల్.జి. శాస్త్రీ పాల్గొనగా, హెచ్.పి.సి.ఎల్.(విశాఖ రిఫైనరీ) యాజమాన్యం తరుపున ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు వి. రతన్ రాజు, డి.జి.ఎం. కె. నగేష్, సి.ఎస్.ఆర్ బీ పి.ఎస్., సీనియర్ మేనేజర్ కాళి తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే చేసిన సేవలు మరువలేనివి

## - వైకాపా ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజు



సీతమ్మధార : శనివారం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు జ్యోతిరావు పూలే చేసిన సేవలు మారువలేనివి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో భరణికాన రామారావు ,రాష్ట్ర, పార్లమెంట్,సిటీ నాయకులు,మాజీ కార్పొరేటర్లు, వార్డు అభ్యర్థులు, వార్డు అధ్యక్షులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, బి.సి కార్పొరేషన్ చైర్మన్,డైరెక్టర్లు, బూత్ కన్వీనర్లు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేయండి

**- సిబ్బంది, విద్యార్థుల సంక్షేమమే ముఖ్యం**

**- వీసీ ప్రసాద్ రెడ్డి కి పలువురు శుభాకాంక్షలు**



ఆంధ్ర యూనివర్సిటీ: దశాబ్దాల చరిత్ర కలిగిన ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా నియమితులైన ఆచార్య ప్రసాద్ రెడ్డి కి పలువురు ప్రముఖులతో పాటు యూనివర్సిటీ అధ్యాపకులు నుండి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా యూనివర్సిటీ రాజనీతి శాస్త్రం,పరిపాలన శాస్త్రం విభాగాధిపతి డాక్టర్ పి ప్రేమానందం వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డి కి మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రేమానందం మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ లో రిజిస్టర్ గా, రెక్టార్ గా, కంప్యూటర్ సైన్సు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గా, బి ఓ ఎస్ చైర్మన్గా అనేక పదవులు అలంకరించిన ఏకైక వ్యక్తి పూర్తిస్థాయి వైస్ ఛాన్సర్ కావడం యూనివర్సిటీ అభివృద్ధికి సంకేతం అన్నారు. యూనివర్సిటీని అగ్రగామిగా నిలబడటంలో ఆచార్య ప్రసాద్ రెడ్డి సేవలు అమోఘం అన్నారు. ముఖ్యంగా సిబ్బంది, విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా ఆచార్య ప్రసాద్ రెడ్డి పరిపాలన సాగిస్తారని తెలియజేశారు. విద్యార్థులకు క్రమశిక్షణతో ఉన్నతమైన విలువలతో కూడిన విద్య అందించటంలో ఆచార్య ప్రసాద్ రెడ్డి ముందుంటారని డాక్టర్ ప్రేమానందం తెలియజేశారు.

## ఆచార్య ప్రసాద రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

## అభినందించిన ఆచార్యులు, ఉద్యోగులు



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఉపకులపతిగా నియమితులైన ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని పలువురు అభినందించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ఎం.జగన్నాథ రావు, మాజీ శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు, ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు, ఆంధ్రమెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ పి.సుధాకర్, పెద్దసంఖ్యలో అభిమానులు, ఆచార్యులు, ఉద్యోగులు, కళాశాలల ప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com